## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 29-11-2015**

నిజామాబాద్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, మరియు వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై సీఎం కేసీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

నిజాం సాగర్ ప్రాజెక్టు కాలువలన్నింటినీ పూర్తి స్థాయిలో మరమ్మత్తు చేసి నిజామాబాద్ జిల్లాలో 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాలని, ప్రాజెక్టుల రీడిజైన్ ద్వారా వచ్చే కొత్త ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో ఎక్కువ వ్యవసాయ భూమి సాగయ్యే విధంగా రిజర్వాయర్లు కాలువలు నిర్మించాలని ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు.

ఈ సమీక్షలో మంత్రులు శ్రీ తన్నీరు హరీశ్ రావు, శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు శ్రీ విద్యాసాగర్ రావు, ప్రభుత్వ విప్ శ్రీ గంప గోవర్ధన్, ఎంపీలు శ్రీమతి కల్వకుంట్ల కవిత, శ్రీ బిబి పాటిల్, ఎమ్మెల్యేలు శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి, శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీ ఎ. జీవన్ రెడ్డి, శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్, శ్రీ గణేష్ గుప్తా, శ్రీ హనుమంతు షిండే, శ్రీ షకీల్ అహ్మద్, ఎమ్మెల్సీలు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీ రాజేశ్వర్ రావు, శ్రీ గంగాధర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్ శర్మ, సిఎం అదనపు కార్యదర్శి శ్రీమతి స్మితా సభర్వాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**